విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 25, ఏప్రిల్ 2025

నిలువ నీడ కరవు

బస్సు షెల్టర్లు లేక ప్రయాణికుల అవస్థలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: నిత్యం వేలాది వాహనాలు తిరిగే, వందలాదిమంది ప్రయాణించే ప్రధాన 40 జాతీయ రహదారి అది.. దీని వెంట ఉండే పల్లె ప్రజలు వారి వారి సొంత గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే తీవ ఇబ్బందులు పడుతున్నారు. చాగలమర్రి నుంచి ఆళ్లగడ్డ, సిరివెళ్ల, రుద్రవరం మండలంలోని పల్లెలు 40వ జాతీయ రహదారికి సమీపంలో ఉన్నాయి. ప్రధాన కూడళ్ళు, గ్రామాలు, జాతీయ రహదారి లోని గ్రామాలు, మండల కేంద్రాల వద్ద బస్సు షెల్టర్లు లేకపోవడంతో విద్యార్థులు, వృద్ధులు, ప్రజలు రోడ్లపై బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తుంది. బస్సు షెల్టర్లు లేకపోవడంతో ఎండ, వానలకు అవస్థలు పడుతున్నారు. చాగలమర్రి నుంచి నంద్యాల వైపు వెళ్లే మార్గంలో బస్సు షెల్టర్లు లేకపోవడంతో జాతీయ రహదారిపై గ్రామాల మెట్టల పైనే డివైడర్ల వద్ద ఎండకు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కర్నూలు- కడప జాతీయ రహదారిపై ఆళ్లగడ్డ నియోజక వర్గంలోని మండల కేంద్రమైన చాగలమర్రి నుంచి సిరివెళ్ల మండలం గోవిందపల్లె వరకు ఉన్న జాతీయ రహదారిపై బస్సు షెల్టర్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఆళ్లగడ్డ మండలంలోని చింతకొమ్మ దిన్నె గ్రామం వద్ద ఉన్న బస్ షెల్టర్ మినహాయిస్తే కోట కందుకూరు మెట్ట వద్ద హైవేపై కాకుండా సర్వీస్ రోడ్డుపై బస్సు షెల్టర్ ఉన్న ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. జాతీయ రహదారి వెంట ఉన్న మద్దూరు, పెద్ద భోధనం గ్రామాల వద్ద తమ గమ్య స్థానాల నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే బస్సుల కోసం వేచి ఉండేందుకు సరైన బస్సు షెల్టర్ లేక ఇక్కట్లకు గురవుతున్నారు. ఆళ్లగడ్డ నుండి గూబగుండం మెట్ట, పేరాయి పల్లె, నల్లగట్ల, బత్తలూరు, శాంతి నగరం, ఎర్రగుంట్ల, వెంకటాపురం, సిరివెళ్ల , గోవిందపల్లె గ్రామాల వద్ద కూడా బస్సుల కోసం వేచి ఉండేందుకు షెల్టర్లు లేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆళ్లగడ్డ నుండి కోవెలకుంట్ల వెళ్లే మార్గంలో మండల కేంద్రమైన దొర్నిపాడులో బస్టాండు ఉంది కానీ అది నిరుపయోగంగా ఉండడంతో ఏదేని గ్రామాలకు వెళ్లాలనుకున్న ప్రయాణికులు రోడ్లపైనే వేచి ఉండాల్సి వస్తోంది. కొండాపురం, భాగ్య నగరంలో కూడా బస్ షెల్టర్ లు లేవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని సిరివెళ్ల మండలం గోవిందపల్లె నుండి చాగలమర్రి వరకు బస్సు షెల్టర్లు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అధికారుల ఆదేశాల మేరకు నడుచుకుంటాం: తమ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే నడుచుకుంటామని హైవే రూట్ మేనేజర్ నరేశ్వర రెడ్డి అన్నారు. జాతీయ రహదారిపై షెల్టర్‌ల ఏర్పాటుపై ఆయన మాట్లాడుతూ గతంలో అగ్రిమెంట్ ప్రకారం తమకు ఇచ్చిన ప్రకారం అవసరమైన చోట బస్ షెల్టర్‌లు నిర్మించామన్నారు.

కాల్షియంకార్బైడ్ పండ్ల విక్రయాన్ని నిరోధించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : సీజనల్ పండ్లు పక్వానికి వచ్చేందుకు కాల్షియం కార్బైడ్ వాడకాన్ని నిరోధించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పండ్ల దుకాణాల వ్యాపారులు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకట రాముడు, షాషావలి, ఉద్యానశాఖ అధికారి నాగరాజు, డిపిఓ జమ్మీవుల్లా, ఎడి మార్కెటింగ్ రెహమాన్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ సీజనల్ పండ్లు పక్వానికి వచ్చేందుకు కాల్షియం కార్బైడ్ వాడకాన్ని నిరోధించి వినియోగదారుల ఆరోగ్య రక్షణకు తోడ్పాటు అందిం చేందుకు పండ్ల దుకాణదారులు సహకరించాలని కోరారు. కాల్షియం కార్బైడ్ పండ్లు మాగబెట్టే ప్రక్రియను నిరోధిం చేందుకు వ్యాపారులు, వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. పురపాలక, గ్రామ పంచాయతీలలో ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు ఈ విధానాన్ని నిలువరించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సహజ హార్మోన్ ఎథిలిన్ గ్యాస్ చేయడం ద్వారా మామిడి పండ్లను మాగబెట్టవచ్చనీ, ప్రజలకు హాని కలిగించే కాల్షియం కార్బైడ్ ఉపయోగించి, పండ్లు మగ్గబెట్టే విధానాన్ని పూర్తిగా అరికట్టాలని సూచించారు. కాల్షియం కార్బైడ్ వాడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పంచాయతీ, మునిసిపల్ సిబ్బందికి ఈ అంశంపై అవగాహన కల్పించాలన్నారు.

రెండో రోజుకు జనసేన మౌన దీక్షలు

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: కాశ్మీర్‌లోని పహల్గంలో ఉగ్రదాడికి నిరసనగా నంద్యాల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మౌన దీక్ష గురువారానికి రెండో రోజుకు చేరుకున్నట్లు టిడిపి మరియు జనసేన సమన్వయకర్త పిడుతల సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపామని ఆయన అన్నారు. ఉగ్రవాదులు అమాయక ప్రజలను చంపి దాడికి పాల్పడడం పిరికిపందల చర్యలు అన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మౌన దీక్షలో రాష్ట్ర రాంచరణ్ యువత అధ్యక్షులు పబ్బతి రవి, జనసేన నాయకులు, నాగేష్, సుధా మోహన్ రెడ్డి, సాయి, రాజు, షబ్బీర్, జనార్ధన్, జయంతి, లక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో గాజుల వీరప్ప పదవీ విరమణ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పట్టణంలోని ఎన్జీఓ కాలనీలోని నేషనల్ పిజి కళాశాలలో గడివేముల మండలం, కరిమద్దెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తూ పదవి విరమణ పొందిన గాజుల వీరప్పను ఎస్ టియు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.మౌలాలి, ఎం.అజాం బేగ్ మాట్లాడుతూ వీరప్ప విద్యార్థులకు, ప్రభుత్వ విద్యారంగానికి, ఉపాధ్యాయ ఉద్యమ రంగానికి చేసిన సేవలను కొనియాడారు. కుటుంబసభ్యులు, మిత్రులు, ఉపాధ్యాయులు బంధువుల ఘనంగా జ్ఞాపికలు, శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర అదనపు కార్యదర్శి శివశంకర్, రాష్ట్ర కార్యదర్శి గోపాలకృష్ణ, రాష్ట్ర బైలా కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, రాష్ట్ర వెబ్సైట్ కమిటీ కన్వీనర్ నాగేంద్ర కుమార్, సీనియర్ నాయకులు వెంకట్రామిరెడ్డి, సుబ్బరాయుడు, జయ ప్రకాశ్, శ్రీనివాసులు, ప్రసాద్‌లతో పాటు సోదర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా భూమా శోభ నాగిరెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర - రుద్రవరం: కీర్తిశేషులు శోభ నాగిరెడ్డి 11వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రుద్రవరంలోని అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలిలో శోభనాగిరెడ్డి వర్ధంతి వేడుకలను టీడీపీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఎల్‌వి రంగయ్య, సీనియర్ నాయకులు గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రాజారావు, నాయకులు లక్ష్మీకాంత్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, లింగందిన్నె శివ, రామయ్య, పాములేటి, ఆనంద్, స్వామి దాస్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనారిటీ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షించేందుకు ఢిల్లీ నుండి వచ్చిన కేంద్ర బృందంతో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధ్యక్షతన కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రాయోజిత పథకాల అమలులో ఉన్న ప్రగతిని పరిగణలోకి తీసుకొని, వివిధ అంశాల్లో ఎదుర్కొంటున్న సవాళ్లు, నిధుల జాప్యం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేస్తూ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి మైనారిటీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా మైనారిటీ సంక్షేమ ఉన్నతధికారులు వివిధ సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చెయ్యడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉగ్రదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-డోన్: కశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఉగ్రవాదులు మూకుమ్మడిగా దాడులు నిర్వహించి 28 మందిని ఊచకోత కోయడం దారుణమన్నారు. కశ్మీర్‌లో విహారయాత్రలకు వెళ్లిన వ్యక్తులపై విచక్షణారహితంగా దాడి చేశారని, అమాయకులను చంపడం దారుణమని అన్నారు. ఈ దాడుల్లో ఇద్దరు తెలుగు వారు మృతి చెందడం బాధాకరమని, మృతుల కుటుంబీకుల్లో మనోధైర్యం నీడరాదన్నారు. మానవత్వం ఉన్న ఎవరూ ఇలాంటి దాడులు చేయరన్నారు. భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకలిస్తుందని, ఇలాంటి దాడులు చేసిన ఉగ్రవాదులకు భారత ప్రభుత్వం గుణపాఠం చెబుతుందన్నారు.

చిరస్మరణీయురాలు శోభ నాగిరెడ్డి

విశాలాంధ్ర - చాగలమర్రి: ఆళ్ళగడ్డ నియోజకవర్గ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పర్చుకొన్న చిరస్మరణీయురాలు దివంగత ఎమ్మెల్యే భూమా శోభా నాగిరెడ్డి అని టిడిపి రాష్ట్ర మైనారిటి సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ బాష, మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డిలు అన్నారు. గురువారం స్థానిక పాత బస్టాండ్ కాలనీలోని మహబూబ్ టాకీస్ ఆవరణంలో శోభ నాగిరెడ్డి వర్ధంతి వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ అన్సర్ భాష ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు శోభా నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శోభ నాగిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేసేవారు అన్నారు. ఆమె అడుగుజాడల్లో నడిచి మండల అభివృద్ధికి పాటుపడతామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, కొలిమి మాబు షరీఫ్, కొలిమి మా భాష,జెట్టి నాగరాజు, ముల్లా అజిముద్దీన్, సల్లా నాగరాజు, గుత్తి నర్సింహులు, రమేష్, జల్సా గౌస్, ఖలీల్, ముళ్ళ ఆలంశ గారి హనీఫ్, జెట ఖలీల్ మబులాల్, ముల్లా గఫార్, రియాజ్, టైలర్ ఖాదర్, జెట్టి నాగరాజు, సాయి, ఆశ్రాఫ్, టైలర్ బాష, బషీర్, నాగూర్, ఇంతియాజ్, పెద్ద మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

శోభా నాగిరెడ్డికి ఘన నివాళ్లు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: స్వర్గీయ ఎమ్మెల్యే శోభా నాగిరెడ్డి వర్ధంతి వేడుకలు గురువారం ఆళ్లగడ్డ పట్టణం లో జరిగాయి. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు, తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విక్యాత్ రెడ్డిలు శోభా ఘాట్‌కి వెళ్లి శోభా నాగిరెడ్డి చిత్రపటం, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ భూమా దంపతుల ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. రక్తదానం చేసిన ఎమ్మెల్యే, భూమా జగద్విఖ్యాత్ రెడ్డి: తల్లి శోభా నాగిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, తాలూకా యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి రక్తదానం చేశారు. వీరితోపాటు మరికొంతమంది రక్త దానం చేశారు.

శోభనాగిరెడ్డికి నివాళులర్పించిన మంచు మనోజ్, మౌనిక దంపతులు: శోభా నాగిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆళ్లగడ్డ పట్టణంలోని శోభా ఘాట్లో సినీ హీరో మంచు మనోజ్, భూమా మౌనిక దంపతులు నివాళులర్పించారు. ఈ క్రమంలో తల్లిదండ్రులను గుర్తుచేసుకొని భూమా మౌనిక తీవ్ర బావోద్వేగానికి గురికాగా మంచు మనోజ్ ఆమెను ఓదార్చారు.

ఆయిల్ ఫామ్ పంటలపై రైతుల అవగాహన సదస్సు

విశాలాంధ్ర - పాములపాడు : ఆయిల్ ఫామ్ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రమైన పాములపాడులోని వ్యవసాయ శాఖ కార్యాలయం దగ్గర మండల వ్యవసాయ అధికారి పణీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు డివిజన్ ఉద్యాన శాఖ అధికారి కె.చందన, పతాంజలి ఫుడ్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ మహదేవయ్య, డిప్యూటీ మేనేజర్ రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ - ఆయిల్ ఫామ్ స్కీం కింద ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసుకునే రైతులకు ఎకరానికి 57 మొక్కలను ఒక సంవత్సరం వయసున్న వాటిని రైతులకు వంద సబ్సిడీ రూపంలో ఉచితంగా అందిస్తారని, వాటిని త్రిభుజాకార పద్ధతిలో మొక్కకు మొక్కకు 9 మీటర్ల దూరంలో నాటుకోవాలని, ఒకసారి నాటుకుంటే మొక్కలు 30 ఏళ్ల వరకు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, పతాంజలి ఫుడ్ లిమిటెడ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కోట పాఠశాల విద్యార్థికి స్వర్ణ పతకం

విశాలాంధ్ర - నందికొట్కూరు: పట్టణంలో స్థానిక బైరెడ్డి నగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోట నందు 9వ తరగతి చదువుతున్న విద్యార్థి భాను ప్రసాద్ సమగ్ర శిక్ష, ఆంధ్ర ప్రదేశ్, అమరావతి ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం తోటపల్లి హీల్ స్కూల్ లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పెషల్ ఒలంపిక్స్ భారత్ క్రీడల్లో నంద్యాల జిల్లా తరఫున 50 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని స్వర్ణ పతకం సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీలు ముగిసిన అనంతరం సమగ్ర శిక్ష అడిషనల్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్-2 రవీంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్ మరియు మెడల్ అందుకున్నారు. గురువారం తెల్లవారుజామున విజయం సాధించి, నంద్యాల రైల్వే స్టేషన్ చేరుకున్న జట్టుకు నంద్యాల జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ప్రేమంత కుమార్, సమగ్ర శిక్ష సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి అభినందించారు.

అందరికి న్యాయం అందాలన్నదే ధ్యేయం

విశాలాంధ్ర - బనగానపల్లె: న్యాయస్థానంలో ప్రతి ఒక్కరికి తరతమ బేధం లేకుండా అందరికి న్యాయం జరగాలన్నదే తన అభిమతమని, ఆ దిశలోనే తాను పనిచేశానని న్యాయవాదులకు ఎవరికైనా మనసు నొప్పించి ఉంటే వారికి తాను క్షంతవ్యుడినని బనగానపల్లె ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జి అబ్దుల్ రహ్మాన్ అన్నారు. రాష్ట్ర వ్యాప్త జూనియర్ సివిల్ జడ్జీల బదిలీ స్థాన చలనంలో భాగంగా ఆయనను నెల్లూరుకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా బనగానపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాజా హుస్సేన్ శ్రీనివాసమూర్తి, ఉపాధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు ప్రాంగణంలో ఘనంగా సన్మాన వీడ్కోలు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ వృత్తి ధర్మంలో భాగంగా తాను పనిచేశానని అన్నారు.తన వలన ఎవరికైనా బాధ కలిగి ఉంటే క్షమించాలని ఆయన కోరారు. అనంతరం బార్ అసోసియేషన్ తరపున జడ్జికి శాలువతో సత్కరించి సన్మానించారు.

బీజేపీపై మండిపడ్డ ముస్లీం మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర - నందికొట్కూరు : వక్ఫ్ సవరణ బిల్లు వెంటనే రద్దు చేయాలని లేదంటే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి పతనం తప్పదని వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు దౌలత్ భాష ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వోక్స్ బోర్డ్ ఆస్తులను కేంద్ర ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకొని ముస్లిం మైనార్టీ సమాజాన్ని బలహీనపరిచేలా కేంద్రం కుట్ర పడుతుందన్నారు. వక్ఫ్ బోర్డ్ ఆస్తి ఎవరి సొంతం కాదని, అది కేవలం ముస్లిం మైనార్టీల పెద్దల ఆస్తి అన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం అని అంబేద్కర్ రాజ్యాంగం నడవకుండా మోడీ రాజ్యాంగం నడిచే విధంగా ఈ కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన చల్లా

విశాలాంధ్ర-అవుకు: ఇంటర్మీడియట్, పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను వైసీపీ ముఖ్య నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. చల్లా కార్యాలయంలో గురువారం ఉత్తమ మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అవుకు పట్టణంలోని మోడల్ కళాశాల, కస్తూర్బా కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాల,బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాల, మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులను చల్లా విగ్నేశ్వర్ రెడ్డి మెడల్స్ తో సత్కరించి అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచేలా విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను, కరస్పాం డెంట్లను శాలువాతో సత్కరించారు. ఇంటర్మీడియట్ ఫలితా లలో ప్రథమ స్థానంలో నిలిచిన మోడల్ కళాశాల ప్రధానోపాధ్యాయులు, పదవ తరగతి ఫలితాలలో ప్రథమ స్థానంలో నిలిచిన మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులకు ఎవర్ రోలింగ్ షీల్డ్‌ను బహు కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ మార్కులు సాధించిన విద్యా ర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వం చాలా అవసరమని అన్నారు. ఇలాంటి ఆటుపోటులు ఎదురైనా మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. ఆ లక్ష్యాన్ని చేరేందుకు మీకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పహల్గావ్ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొవొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: జమ్ముకాశ్మీర్ పహల్గావ్ ఉగ్రవాదుల దాడిలో 26 మంది మృతి చెందిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ నంద్యాల పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష ఆధ్వర్యంలో కొత్తుల ర్యాలీ నిర్వహించి, మృతులకు సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎన్డీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ పహల్గావ్ ప్రాంతంలో ఉగ్రవాదులు దాడులు హేయమైన చర్యలని, తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రమూకల చర్యలు అనాగరికమని, ఉగ్రవాదం,

మతోన్మాదం దేశానికి ఎంతో ప్రమాదకరమన్నారు. మృతులకు ఆత్మశాంతి కలగాలని, కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఇటువంటి చర్యలు పునరావృతం కారాదని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు సాదిక్, అబ్దుల్ కలాం, అబ్దుల్ మజీద్, కృష్ణమోహన్, చంద్రశేఖర్, జిల్లా జనరల్ సెక్రటరీ సోమశేఖర్రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సూర్యనారాయణ రెడ్డి, జిల్లా స్పోక్ పర్సన్ అనీల్ అమృతరాజ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవనగర్ బాష, జిల్లా మహిళా అధ్యక్షురాలు డా.శశికళరెడ్డి, జిల్లా ఇంటలెక్చువల్ వింగ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ రసూల్ ఆజాద్, టీవైశివయ్య, సాయిరాంరెడ్డి, కారు రవికుమార్, ముస్లిం జేఏసీ నాయకులు గన్నీ కరీం, సోహెల్ రానా, మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సౌభాగ్యపొడి అమ్మితే కేసులు నమోదు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: సౌభాగ్య పొడి (పేడలో రంగు) అమ్మితే 133 సెక్షన్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని కిరాణా షాపులలో సౌభాగ్యపొడి అమ్మరాదని, అలా అమ్మిన వారిపై 133వ సెక్షన్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఈ పొడి వల్ల ప్రమాదకరమని విషపూరితమైనదన్నారు. కలెక్టరు ఆర్డీఓ ఆదేశాల మేరకు ఈ పొడి అమ్మకం నిషేధించడం అయిందని ఆయన తెలిపారు. అమ్మిన వారిపై, కొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వర్క్ ఫ్రమ్ హెూమ్ ఐటీ అభ్యర్థులకు ఆన్‌లైన్ పరీక్ష

విశాలాంధ్ర - చాగలమర్రి: గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ ఆదేశాల మేరకు ఆయా సచివాలయాల్లో వర్క్ ఫ్రమ్ హెూమ్ అభ్యర్థులకు ఆన్‌లైన్ పరీక్షలు గురువారం నిర్వహించారు. పట్టణంలోని 4వ సచివాలయంలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ పరీక్షను మండల పరిషత్ కార్యాలయ సీనియర్ సహాయకులు బాబు పర్యవేక్షించారు. స్వర్ణాంధ్ర ఏ 2047లో భాగంగా ఐటీ గ్లోబల్ క్యాపబులిటీ ఏకో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి వర్క్ ఫ్రమ్ హెూమ్ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. సర్వేలో మండల వ్యాప్తంగా సుమారు 300 మంది వర్క్ ఫ్రమ్ హెూమ్ వారిని గుర్తించడం జరిగిందన్నారు. వారిలో ఆసక్తి గల వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఘనంగా శ్రీ సత్యసాయి ఆరాధన మహెూత్సవం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా వర్ధంతి సందర్భంగా సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం కోవెలకుంట్ల పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని డాక్టర్ శివారెడ్డి కాలనీలోని సత్యసాయి మందిరంలో పుట్టపర్తి సాయిబాబా విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు చిత్రన్నం, కేసరి, మజ్జిగ వంపిణీ చేశారు. పుట్టపర్తి సత్యసాయిబాబా 24వ వర్ధంతి సందర్భంగా సాయి భక్తులు పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రంగారెడ్డి, శివరామిరెడ్డి, యోగ్గోని శ్రీనివాస రెడ్డి, సుహాసిని, రామ శంకర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జగదీష్ తదితర భక్తులు పాల్గొన్నారు.

ఉగ్రదాడికి నిరసనగా మౌన దీక్ష

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: కాశ్మీర్లోని పహల్గంలో ఉగ్రదాడికి నిరసనగా నంద్యాల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపారు. టిడిపి, జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ సమక్షంలో మౌనదీక్ష చేశారు. గత రెండు రోజులుగా మౌన దీక్ష చేస్తున్న దీక్ష శిబిరంలో టిడిపి, జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ మాట్లాడుతూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాద దాడిలో చనిపోయిన 26 మంది ఆత్మలకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాం చరణ్ యువత అధ్యక్షులు పబ్బతి రవి, జనసేన నాయకులు నాగేష్, సుధా మోహన్ రెడ్డి, సాయి, రాజు, షబ్బీర్, జనార్ధన్, వీర మహిళలు సంఘ జయంతి, లక్ష్మి, కృష్ణవేణి జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

వారికి మాత్రమే ఎన్టీఆర్ భరోసా పింఛన్ దరఖాస్తుకు అవకాశం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అర్హులైన వారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నదని ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి గురువారం తెలిపారు. భర్తను కోల్పోయిన వితంతు మహిళలు పెన్షన్ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. డిసెంబర్ 1, నుండి అక్టోబర్ 31, 2024 వరకు భర్తకు పెన్షన్ డబ్బులు వచ్చి ఏదైనా కారణం వలన భర్త మరణించి ఉంటే వారి భార్య పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక అనుమతి ఇచ్చిందన్నారు. దరఖాస్తు చేసుకునే వారు భర్త ఆధార్ కార్డు, భార్య ఆధార్ కార్డు, పెన్షన్ బుక్, రేషన్ కార్డ్, భర్త డెత్ సర్టిఫికేట్ జిరాక్స్ కాపిలను అందజేయాలని తెలిపారు. అర్హులైన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో జొన్నల కొనుగోలు కేంద్రంను గురువారం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జొన్నల కొనుగోలు కేంద్రం పెట్టడం ముఖ్యం కాదని, రైతులకు త్వరగా అకౌంట్లో డబ్బులు వచ్చే లాగా చూడాలని, రైతులను ఇబ్బందులు పెట్టవద్దని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. రైతులు భూసార టెస్టింగ్ కోసం చాలా దూరం వెళ్తున్నారని, దీంతో డబ్బులు ఖర్చు అవుతున్నాయన్నారు. ఆళ్లగడ్డలోనే రైతుల కోసం టెస్టింగ్ చేపించే లాగా చూసుకుంటానని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి నారాయణస్వామి, వ్యవసాయ శాఖ ఏడీఏ రామ్మోహన్ రెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, మార్కెట్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర - శిరివెళ్ల: పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ద్వారా ప్రతి ఏటా ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం, జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని శిరివెళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర పేర్కొన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణంలో జరిగింది సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 1992 రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 1993లో అమలులోకి వచ్చిందని సీనియర్ అసిస్టెంట్ పీవీ సుబ్రహ్మణ్యం, చెన్నుడు తెలిపారు. స్థానిక స్వపరిపాలన, ప్రజాస్వామ్య వికేంద్రీకరణను జరుపుకోవడం సామాజిక న్యాయం, సేవలను సమర్థవంతంగా నిర్వహించడం వల్ల గ్రామ స్వరాజ్యం సాకారం అవుతుందని అన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 25, ఏప్రిల్ 2025

వయోపరిమితి 47 ఏళ్లకు పెంచాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: డీఎస్సీ అభ్యర్థులకు వయోపరిమితిని 47 ఏళ్ల పెంచాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు కోరారు. గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్యకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్నలు డీఎస్సీ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం 44 ఏళ్ల వయోపరిమితి నిర్ణయించిందన్నారు. ఏడేళ్ల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ లేనందువల్ల చాలామంది డిఎస్సి అభ్యర్థులు పరీక్ష రాసేందుకు అర్హత కోల్పోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డీఎస్సీ అభ్యర్థనకు 47 సంవత్సరాల వరకు వయో పరిమితికి పెంచాలన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ లో అనేక లోపాలు ఉన్నాయని వాటన్నిటిని సరి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. డీఎస్సీ పరీక్ష రాయాలంటే ఎస్‌జీటీ వారికి ఇంటర్మీడియట్‌లో, స్కూల్ అసిస్టెంట్ వారికి డిగ్రీలో 45శాతం మార్క్స్ వచ్చి ఉండాలనే నిబంధనలను తొలగించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 90 రోజులు గడువు ఇవ్వాలని అదేవిధంగా డీఎస్సీ పరీక్షను ఆన్‌లైన్ నెలరోజుల వరకు నిర్వహించడం వల్ల చాలా ఏళ్ల నుంచి డీఎస్సీ పరీక్ష కోసం సిద్ధమవుతున్న వాళ్ళకి నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. డీఎస్సీ పరీక్షను జిల్లా యూనిట్ గా జిల్లా మొత్తం ఒకే రోజు ఒకే పేపర్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల పైన రాష్ట్ర ప్రభుత్వ స్పందించకుంటే డీఎస్సీ అభ్యర్థులను కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం స్పందించేంత వరకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు శివ, శ్రీకాంత్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు సిటీ- సికింద్రాబాద్ సెక్షన్‌ను తనిఖీ చేసిన అరుణ్ కుమార్ జైన్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్నూలు సిటీ - సికింద్రాబాద్ సెక్షన్‌ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ గురువారం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ఆయనతో పాటు హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ మరియు ప్రధాన కార్యాలయం మరియు డివిజన్ నుండి ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. అరుణ్ కుమార్ జైన్ శ్రీ బాల బ్రహ్మేశ్వర జోగుళాంబ హాల్ట్ స్టేషన్ నుండి తనిఖీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణీకుల సౌకర్యాలు, స్టేషన్ ఆస్తులు, స్టేషన్ పరిసర ప్రాంగణాన్ని పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రూ. 6.07 కోట్ల వ్యయంతో స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. నిర్మాణ పనులు పురోగతిలో నున్నపుడు పాటిస్తున్న భద్రతా విధానాలు, మార్గదర్శకాలను ఆయన పరిశీలించారు. నిర్దేశించిన సమయం లోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కర్నూలులో నిర్మిస్తున్న కోచ్ మిడ్‌లైఫ్ రిహాబిలిటేషన్ వర్క్‌షాప్‌కి నూతన లైన్ అనుసంధానాన్నికి సంబంధించిన నిర్మాణ పనులను పరిశీలించారు. కొత్త లైన్, వర్క్‌షాప్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు జనరల్ మేనేజర్‌కు వివరించారు. కర్నూలు ఎంపీ నాగరాజు బస్తీపతి జనరల్ మేనేజర్‌ను కలిసి తన అధికార పరిధికి సంబంధించిన రైలు అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. సిటీ రైల్వే స్టేషన్ తనిఖీచేసి ప్రయాణీకుల సౌకర్యాలు, వసతులు, స్టేషన్‌లోని సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. జనరల్ మేనేజర్ కర్నూలు నుండి సికింద్రాబాద్ సెక్షన్ వరకు రియర్ విండో తనిఖీని నిర్వహించారు. ఈ తనిఖీలో వంపులు, వాలుతలం, వంతెనలు, సిగ్నల్స్, ట్రాక్‌ల నిర్వహణ తదితర అనేక భద్రతా అంశాలను సమీక్షించారు.

నగరపాలక మేనేజర్‌కు అదనపు బాధ్యతలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడికి, కమిషనర్ యస్.రవీంద్ర బాబు అదనపు బాధ్యతలు కేటాయించారు. ప్రజా సంబంధాల అధికారి కేఎల్ఎన్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం పొదిలి కమిషనర్‌గా బదిలీ అయిన నేపథ్యంలో, ఆయన నిర్వర్తించిన బాధ్యతలను కమిషనర్ మేనేజర్ చిన్న రాముడికే అప్పగిస్తూ, ఉత్తర్వులు జారీ చేశారు.

చెత్త బుట్టల పంపిణీ జరిగేనా..

విశాలాంధ్ర - తుగ్గలి: మండలంలోని ఇంటింటికి రెండు తడి చెత్తకు ఒకటి, పొడి చెత్తకు ఒకటి చొప్పున పంపిణీ చేయాలని మండల కార్యాలయంకు జిల్లా అధికారులు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. మండల అధికారుల నిర్లక్షమా లేక పంచాయితీ కార్యదర్శుల నిర్లక్షమా తెలియడం లేదన్నారు. మండలంలో చాలా పసంచాయితీలలో చెత్తబుట్టల పంపిణీ ఆగిపోయింది.కేవలం పంపిణీ చేసామన్నట్టు సచివాలయంలో ఫొటోలకు పొజిచ్చారు. ఇంటింటికి రెండు పంచామన్నారు. గ్రామాలలోకి వెళ్లి విచారిస్తే అంతా డొల్లే పంపిణీ చేయలేదని తేటతెల్లమైంది. సంబంధిత అధికారులకు ఫోన్ చేసినా ఫలితం సూన్యమని, ఫోన్ లిఫ్ట్ చేయరని, కార్యాలయంకు వెళ్లి అడిగితే పంచుతాం అని నిర్లక్ష్య ధోరణిలో సమాధానం ఇంతకు మండల కార్యాలయంలో ఏమి జరుగుతోంది సచివాలయంలో విధులు నిర్వహించే వారు సరిగా హాజరు కారని, ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ తీసుకుని మండల అధికారులపై, సచివాలయ అధికారులపై చర్యలు తీసుకోకపోతే ప్రజలు రోడ్డెక్కాల్సి వస్తుంది.

నేడు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-గూడూరు: తిమ్మగురుడు స్వామి జాతరను పురస్కరించుకొని గూడూరు కోట్ల బృందం ఆధ్వర్యంలో నేడు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కర్నూలు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి ఎం చరణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం లద్దగిరి లోని కేంద్ర మాజీ మంత్రి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్వగ్రామం గూడూరు కోట్ల బృందం కలసి కబడ్డీ పోటీల పోస్టర్లను ఆయన చేతుల మీదుగా విడుదల చేశారు. చరణ్ కుమార్ మాట్లాడుతూ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని, పోటీల్లో పాల్గొను జట్లు ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. టీడీపీ నాయకులు మాజీ కేడీసీసీ డైరెక్టర్ రాజారెడ్డి, మాజీ నీటి సంఘం అధ్యక్షులు చెట్టు కింద మద్దిలేటి, మాజీ వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు సంఘాల మధు, చెట్టు కింద నారాయణ, సుంకన్న, రైతు సంఘం కార్యదర్శి రేవుల గోవిందు, వీటీ కిషోర్ వర్మ పాల్గొన్నారు.

త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూలు మండలంలోని పంచలింగాల గ్రామం వద్ద నిర్మిస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పరిశీలనకు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ను ఎంపి బస్తిపాటి నగరాజు కలిశారు. జిల్లాలోని రైల్వే శాఖకు సంబంధించిన పలు అంశాలపై జీఎంతో చర్చించిన ఆయన సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఎంపీ మాట్లాడుతూ రైల్వే కోచ్ ఫ్యాక్టరీని త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు అధిక ప్రాధాన్యత కలిపించాలని, మహబూబ్ నగర్ నుంచి డోన్ వరకు నిర్మిస్తున్న డబ్లింగ్ పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు కర్నూలు నుంచి వైజాగ్ కు ప్రత్యేక రైలును ఏర్పాటు చేయలాని జీ.ఎం అరుణ్ కుమార్ జైన్‌ను కోరానని, దీని పై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఈకేవైసీ త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పెండింగ్లో ఉన్న రేషన్ ఈకేవైసీని త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ గీతా ప్రియదర్శిని డీలర్లను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం నందు రేషన్ డీలర్లు, ఎండియూ ఆపరేటర్ల సమావేశం జరిగింది. ఈ తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో దాదాపు 5వేల మంది రేషన్ ఈకేవైసీ పెండింగ్ లో ఉందన్నారు. ఈ నెల లోపు పూర్తి చేయాలన్నారు.

యాంటీ ఈవ్ టీజింగ్ బీట్‌లను తనిఖీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఈవ్ టీజింగ్,ఆకతాయి పనులకు పాల్పడేవారి పై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసు అధికారులు హెచ్చరించారు. గురువారం జిల్లాలోని ఆయా కళాశాలల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్‌లను తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్, ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత యాంటీ ఈవ్ టీజింగ్‌ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజింగ్ బీట్స్‌ను కొత్తగా అమలులోకి తీసుకొచ్చారు.

ఆర్డీటీ సెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-పత్తికొండ: ఆర్డీటీ పత్తికొండ ఏరియా పరిధిలోని పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, దేవనకొండ, ఆస్పరి మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ, ఏపీ ఆర్ ఎస్ పాఠశాలల్లో చదువుకొని పదవ తరగతిలో 500 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు ఆర్‌డిటి సెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డిటి ఏరియా కోఆర్డినేటర్ ధనుంజయ తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఈ నెల 30వ తేదీ లోపు పత్తికొండ ఆర్డిటి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పదవ తరగతి మార్క్స్ మెమో, హాల్ టికెట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ జిరాక్స్ కాపీలతో పాటు 2 పాస్ ఫొటోస్ సమర్పించాలన్నారు.

ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ నిరసన

విశాలాంధ్ర-హొళగుంద: జమ్మూ కాశ్మీర్‌లోని పాల్గావ్‌లో తీవ్రవాదులు జరిపిన దాడులు 21 మంది ప్రాణాలు విడిచారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని కూటమి నాయకులు అన్నారు. స్థానిక బస్టాండ్‌లో తీవ్రవాదుల చర్యలకు నిరసనగా కొవ్వొత్తులతో నిరసన చేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తీవ్రవాదులు హింసవాదంతో పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. తీవ్రవాదులను అణిచివేయడానికి తీవ్రవాదుల మూలాలను కేంద్ర ప్రభుత్వం వెతికి నిర్మూలించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ అధ్యక్షుడు ఎస్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 కార్యాలయం గుణదల నందు కేంద్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కృష్ణయ్య మాట్లాడుతూ కార్మికుల ప్రధాన సమస్యలను మేనేజ్మెంట్ దృష్టికి పలు దపాలుగా తీసుకెళ్లిన వాటిని పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అపరిమిత మెడికల్ సదుపాయం కల్పించాలని, పెండింగ్లో ఉన్న మూడు డిఏలను తక్షణమే విడుదల చేయాలని, 2022 నుంచి కాంట్రాక్ట్ కార్మికులకు బకాయి ఉన్న పిఆర్సి, ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు.ప్రభుత్వంలో ఉన్న పాత పెన్షన్ విధానం ప్రకారం 2004 ఆగస్టు 31 లోపు జాయిన్ అయినా ఉద్యోగులందరికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ఏపీ సెబ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను మార్చి డిస్కంలో కొత్తగా కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. వెంటనే నిలుపుదల చేసే పాత పద్ధతి ప్రకారం కారుణ్య నియామకాలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ వార్డు సచివాలయంలో నియమించిన ఎనర్జీ అసిస్టెంట్ లను విద్యుత్ ఉద్యోగులుగా ప్రకటించి వారికి విద్యుత్ సంస్థలో అనుసరించు జీతభత్యాలు, ప్రమోషన్లు కల్పించాలన్నారు. అనంతరం విద్యుత్ సంస్థలను ప్రైవేటుపరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ జాతీయ స్థాయిలో ఉన్న జాతీయస్థాయి ట్రేడ్ యూనియన్లు జూన్‌లో తలపెట్టిన సమ్మెకు పూర్తి మద్దతు తెలపాలని తీర్మాణించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వి.గోపాల రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జగదీశ్వర్, జనరల్ సెక్రెటరీలు వీరాంజనేయులు, శ్రీనివాసులు, సలహాదారుడు శోభనాద్రి, డిస్కం జెన్కో ట్రాన్స్ కో అధ్యక కార్యదర్శులు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లును రద్దు చేయాలంటూ ఆదోనిలో భారీ ర్యాలీ

విశాలాంధ్ర- ఆదోని : ముస్లీం మైనార్టీల హక్కులను హరించే విధంగా రూపొందించిన వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆదోనిలో ముస్లీం మైనార్టీలు, వామపక్షపార్టీలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని దుల్హేపహిల్వాన్ మసీదు వద్ద ముస్లింమైనార్టీ నాయకులతో పాటు సీపీఐ, సీపీఎం, ఏఐఎంఐఎం, ఎస్‌డీపీఐ, వైసీపీ, కాంగ్రెస్ నాయకులు సభ ప్రారంభానికి ముందు మాట్లాడారు. ఆదోని ఖాజీ అల్తాఫ్‌హుసేన్, రెండవ ఖాజీ తాహేర్, ఖతీబ్ జునేద్, సీనియర్ అడ్వకేట్ మన్సూర్‌అహ్మద్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్‌బాబు, సీపీఐ పట్టణ, మండల కార్యదర్శులు సుదర్శన్, సీపీఎం నాయకులు లక్ష్మన్న, కాంగ్రెస్ నాయకుడు దేవిశెట్టిప్రకాష్, ఎస్‌డీపీఐ నాయకుడు సద్దాం, మైనార్టీ నాయకులు సాదీరవూఫ్, జక్రియ, మనియర్ యూనిస్, మజహార్, జమీల్ షఫి, ఉమ్మీ సూఫి, ఖాలిద్ నిజామి, యువత అర్షద్, షాకీర్, ఫారుక్, ఇద్రీస్, నాసిర్, ముస్లీం మహిళలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా ముస్లీంలు వ్యతిరేకిస్తున్న వక్ఫ్ బిల్లు చట్టాన్ని రద్దు చేసి ముస్లీంల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాపాడాలని నినాదాలు చేశారు. నల్లచట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని తిక్కస్వామి దర్గా నుండి కంట్రోల్ రూమ్ మీదుగా కోట్ల సర్కిల్‌కి వేలాది మంది ర్యాలీగా వచ్చి నిరసన ప్రదర్శన చేపట్టి అనంతరం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకొని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ర్యాలీలో ఎలాంటి సంఘటనలు, ట్రాఫిక్ అంతరాయం కలగకుండ డీఎస్పీ హేమలత ఆధ్వర్యంలో సీఐలు శ్రీరామ్, రాజశేఖర్‌రెడ్డి, రామలింగయ్య, గంటా సుబ్బారావు, ఎస్ఐ, పోలీసు సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు.

ప్రభుత్వమే ఫీజులు చెల్లించాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: గత ప్రభుత్వంలో జీవో ఎంఎస్ నెం.24 ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్, పాఠశాలల్లో ఉచిత సీట్లు పొందిన ఆర్టిఇ విద్యా హక్కు చట్ట ప్రకారం 25శాతం ఫీజు తగ్గింపుల సీట్లు పొందిన విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజులు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న డిమాండ్ చేశారు. గత రెండేళ్ల కిందట ఉచిత సీట్లు పొందిన విద్యార్థులందరూ రెండేళ్ల ఫీజులు కచ్చితంగా చెల్లించాలని చెబుతున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులను కట్టాలని, లేదంటే టీసీలు ఇస్తామని బెదిరిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. పాఠశాలల్లో సీట్ కోసం ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలను అమ్ముతూ, విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దుచేసి ఫీజుల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్యకు వినతి పత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న, నగర అధ్యక్ష, కార్యదర్శులు అభి, అశోక్‌లు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: మే నెల 15, 16, 17, 18 తేదీల్లో తిరుపతిలో జరిగే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి నాయకులు ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఆర్మీలో ఖాళీగా ఉన్న ఒక లక్ష 80 వేల ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలన్నారు. నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై తిరుపతి లో జరిగే మహాసభల లో చర్చించి భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధం అవుతామని తెలిపారు. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దయ్య, తుగ్గలి మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగేష్, వినోద్, నాయకులు రవి, కాశి, మోహన్, అనిల్ పాల్గొన్నారు.

597 మార్కులు సాధించిన గీతికను అభినందించిన గౌరు దంపతులు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో కర్నూలు పట్టణం చైతన్య స్కూల్ కె9 బ్రాంచ్‌కి చెందిన గీతిక 597 మార్కులు సాధించడంతో, గురువారం మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డిలను మర్యాదపూర్వకంగా విద్యార్థిని, తల్లి తండ్రులు, స్కూల్ ఉపాధ్యాయులు కలిశారు. ఈ సందర్భంగా గౌరు దంపతులు విద్యార్థిని గీతికను, తల్లి తండ్రులను, స్కూల్ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, చైతన్య విద్యా సంస్థల రీజినల్ ఇంచార్జి వెంకటేశ్వర రావు, స్కూల్ ప్రిన్సిపాల్‌లు ముంతాజ్, అన్నపూర్ణ పాల్గొన్నారు.

మెడికల్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండలం పెంచికలపాడు గ్రామ సమీపంలోని విశ్వభారతి మెడికల్ కాలేజీ విద్యార్థిని హన్సిత రెండవ అంతస్తు మీద నుంచి దూకి అనుమానాస్పదంగా మృతి చెందింది స్థానికుల వివరాల మేరకు.. అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన హన్సిక విశ్వ భారతి మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతోంది. గురువారం సాయంత్రం విశ్వభారతి మెడకల్ కాలేజీ రెండో అంతస్తు మీద నుండి కిందకు దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. గమనించిన వారు వైద్యం కోసం అదే ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఆత్మహత్యాయత్నాఇకి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర- ఆలూరు : తిరుపతిలో మే 15నుండి 18 వరకు జరిగే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దక్షిణ భారతదేశంలో చారిత్రక ఆధ్యాత్మిక లౌకిక కేంద్రంగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతిలో అఖిలభారత యువజన సమాఖ్య 17వ జాతియ మహాసభలు జరగనున్నాయి. దేశ వ్యాప్తంగా 29 రాష్ట్రాల నుండి వెయ్యి మందికిపైగా యువజన ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. సిపిఐ మండల కార్యదర్శి రామాంజ నేయులు ఏఐవైఎఫ్ నాయకులు వినోదు, రాజు, నవీన్, శేఖర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి డాడ్జ్ బాల్ పోటీలకు ఏపీ జట్టు

విశాలాంధ్ర - ఆదోని క్రైం : ఈ నెల 26, 27 తేదీల్లో కర్ణాటకలోని ఉడిపిలో జరుగుతున్న జాతీయ స్థాయి డాడ్జ్ బాల్ టోర్నమెంట్ లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ నుండి పురుషుల జట్టు వెళ్లడం జరిగిందని ఏపీ డాట్ సింబల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కంబిరెడ్డి, సెక్రెటరీ సాబీర్ బాష తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ జాతీయస్థాయిలో డాడ్జ్ బాల్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకోవాలని క్రీడాకారులకు తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు వెళ్లిన క్రీడాకారులకు పట్టణానికి చెందిన కీడాభిమాని హసన్ బేగ్ క్రీడాకారులకు దుస్తులను అందజేశారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ - హొళగుంద: ఆదోని మండల ఎంఈఓ రాజేంద్ర ప్రసాద్‌ను కర్నూలు ఇంచార్జ్ డిప్యూటీ ఈవోగా బాధ్యతలు తీసుకున్నందుకు ఆదోని మండల ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ముత్తన్న, అశ్వతప్పలు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీవో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించాలని విద్యాభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

వైభవంగా శ్రీ తిమ్మగురుడు స్వామి రథోత్సవం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరులో తిమ్మగురుడు స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. నియోజవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, తహాశీల్దార్ కె.రామాంజనేయులు రథోత్సవ ప్రారంభానికి హాజరై ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ అధికారులు ఎమ్మెల్యే, తహసిల్దార్కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఉత్సవ మూర్తులను రథోత్సవం పై అలంకరించగా మేళ తాళాలతో రథాన్ని లాగేందుకు భక్తులు పోటి పడ్డారు. తిమ్మగురుడు స్వామి రథోత్సవాన్ని తిలకించేందుకు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని తమ మొక్కలు తీర్చుకున్నారు. ఎలాంటి ఘటనలు జరగకుండా కర్నూల్ తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో గూడూరు ఎస్సై తిమ్మయ్య, సీ. బెలగల్ ఎస్సై పరమేష్ నాయక్, కోడుమూరు ఎస్సై ఎర్రి సామి మరియు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ కె.రామాంజనేయులు, కౌన్సిలర్ రేమట సురేషు, కోఆప్షన్ సభ్యులు పుట్టపాశం రామాంజనేయులు, టిడిపి నేతలు బి.సృజన్, రేమట వెంకటేష్, పౌలు, ప్రభాకర్ నాయుడు, చాంద్ బాష పాల్గొన్నారు.

కల్లపరిలో విజృంభించిన విష జ్వరాలు

విశాలాంధ్ర - ఆస్పరి: మండల పరిధిలోని కల్లపరి గ్రామంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. గ్రామంలో దోమల బెడదతోపాటు వాతావరణ కాలుష్యం కారణంగా చిన్న పిల్లలు, వృద్ధులు దగ్గు, జలుబు, టైఫాయిడ్, మలేరియా జ్వరాలబారిన పడుతున్నారు. విషయం తెలుసుకున్న డీఎంహెచ్వో శాంతికళ, జిల్లా మలేరియా అధికారి నూకరాజు, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్‌లు గురువారం గ్రామాన్ని సందర్శించారు. అనారోగ్యంతో బాధపడుతుంటే కుటుంబాలు రోగులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా సక్రమంగా లేకపోవడంతో డ్రైనేజీ నీరంతా ఒకేచోట చేరిపోవడంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల పడ్డారని తెలిపారు. ప్రజలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, గ్రామంలో వారం రోజులు పాటు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరి వెంట ఎంపీడీవో గీతావాణి, తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, డాక్టర్లు రఘురామిరెడ్డి, బాలకృష్ణ, ఎంఎల్‌హెచ్ఓ పరశురామ్, ఎంపిహెచ్ఓ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీడీవో

విశాలాంధ్ర-చిప్పగిరి: మండల అభివృద్ధి అధికారిక ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా చేతులు మీదుగా చిప్పగిరి మండల అభివృద్ధి అధికారి అల్లా బకాష్‌కు ఉత్తమ సేవ అవార్డు అందుకున్నారు. గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిప్పగిరి గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు, చిప్పగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రమీల, యుఆర్‌డిఓ బాలన్నలకు ఉత్తమ సేవ పత్రాలను అందుకున్నారు. సమావేశంలో సూపర్డెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

స్థానిక పాలనలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీరాజ్ వ్యవస్థ : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: గ్రామీణాభివృద్ధి, స్థానిక పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. కలెక్టర్ మాట్లా డుతూ 2025 సంవత్సరంలో ఉన్న పంచాయతీ రాజ్ వ్యవస్థకు, 1947 స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఉన్న పరిస్థితికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. 73వ సవరణకు ముందు స్థిరమైన లేదా ప్రామాణిక యంత్రాంగం ఉండేది కాదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు లేవని, ఉండేవి కాదని, మహిళలకు ప్రాతినిధ్యమే ఉండేది కాదని తెలిపారు. మహిళలు అయితే గుర్తించే వారే కాదన్నారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని, సింఘ్వీ, బల్వంత్ రాయ్ మెహతా తదితర కమిటీలు, దేశంలో ఉన్నఅత్యున్నత మేధావులు, సంస్థలు అధ్యయనం చేసిన తర్వాత 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 11వ షెడ్యూల్లో 243 ఆర్టికల్ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ ను రూపొందిస్తూ చట్టం చేశారన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ లకు 50 శాతం రిజర్వేషన్, మహిళకు 33 శాతం రిజర్వేషన్‌లు కల్పించడం జరిగిందన్నారు. స్థానిక పాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంలో పంచాయతీరాజ్ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తున్నాయని, ఎంపిడిఓలు, డిఎల్‌డివోలు తదితర వ్యవస్థల ద్వారా గ్రామీణాభివృద్ధితో పాటు ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువగా తీసుకువెళ్లడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేసేలా వ్యవస్థ పట్ల, ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రజల్లో సమగ్రమైన అవగాహన తీసుకురావాలని, అధికారులకు వ్యవస్థ పైన పూర్తి పట్టు ఉండాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 25, ఏప్రిల్ 2025

వయోపరిమితి 47 ఏళ్లకు పెంచాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: డీఎస్సీ అభ్యర్థులకు వయోపరిమితిని 47 ఏళ్ల పెంచాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు కోరారు. గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్యకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్నలు డీఎస్సీ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం 44 ఏళ్ల వయోపరిమితి నిర్ణయించిందన్నారు. ఏడేళ్ల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ లేనందువల్ల చాలా మంది డిఎస్సి అభ్యర్థులు పరీక్ష రాసేందుకు అర్హత కోల్పోతు న్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డీఎస్సీ అభ్యర్థనకు 47 సంవత్సరాల వరకు వయోపరిమితికి పెంచాలన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ లో అనేక లోపాలు ఉన్నాయని వాటన్నిటిని సరి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. డీఎస్సీ పరీక్ష రాయాలంటే ఎస్‌జీటీ వారికి ఇంటర్మీడియట్‌లో, స్కూల్ అసిస్టెంట్ వారికి డిగ్రీలో 45శాతం మార్క్స్ వచ్చి ఉండాలనే నిబంధనలను తొలగిం చాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 90 రోజులు గడువు ఇవ్వాలని అదేవిధంగా డీఎస్సీ పరీక్షను ఆన్‌లైన్ నెలరోజుల వరకు నిర్వహించడం వల్ల చాలా ఏళ్ల నుంచి డీఎస్సీ పరీక్ష కోసం సిద్ధమవుతున్న వాళ్ళకి నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. డీఎస్సీ పరీక్షను జిల్లా యూనిట్ గా జిల్లా మొత్తం ఒకే రోజు ఒకే పేపర్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల పైన రాష్ట్ర ప్రభుత్వ స్పందించకుంటే డీఎస్సీ అభ్యర్థులను కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం స్పందించేంత వరకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు శివ, శ్రీకాంత్, శివాజీ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉంది

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అందుకు ప్రోత్సహించిన వారు బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం రూల్స్ 2023 ప్రకారం శిక్షార్హులని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తెలిపారు. బుధవారం పట్టణంలో ఆత్మకూరు మున్సిపల్ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ స్థాయి బాల్య వివాహాల నిర్మూలనపై సమన్వయ సమావేశం మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారిణి డి.స్వప్న ప్రియదర్శిని హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు, వార్డ్ అడ్మిన్ సెక్రటరీలు, వార్డ్ ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, వార్డు రెవెన్యూ సెక్రెటరీల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండి ఉండాలని అబ్బాయికి 21 ఏళ్ల నిండి ఉండాలని, అంతలోపు పెళ్లి చేస్తే దాన్ని బాల్య వివాహముగా పరిగణించబడుతుందని అన్నారు. 18 సంవత్సరాలు లోపు వివాహం చేయడం వలన చాలా రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. నిరక్షరాసులైన మహిళలకు 8 నుండి 10వ తరగతి మధ్య చదువు ఆపేసిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల అక్షయ తృతీయ, వేసవి సెలవులలో బాల్య వివాహాలు విస్తృతంగా జరిగే అవకాశం ఉందందున అలా జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలిపారు. మహిళా పోలీసులు, మెప్మా నుంచి ఆర్పీలు వీఆర్వో, అంగన్వాడి, ఆశా వర్కర్లు స్కూల్ టీచర్లు ప్రతి ఒక్కరు బాల్యమైన నిషేధ చట్టం గురించి అందరికీ అవగాహన కల్పించాలని చెప్పారు. ముఖ్య అతిథి స్వప్న ప్రియ దర్శిని జిల్లా బాలల సంరక్షణ అధికారిణి మాట్లాడుతూ పట్టణంలో వార్డు స్థాయి బాల్య వివాహాల నిషేధ మరియు పర్యవేక్షణ కమిటీలను తప్పకుండా ఏర్పాటుచేసి ప్రతినెల వాటిని నిర్వహించి బాల్యవివాహాలు లేని పట్టణంగా చేయాల్సిన బాధ్యత అందరి అధికారులపై ఉందని తెలిపారు. బాల బాలికల వయస్సు నిర్ధారణ వారి జనన ధ్రువపత్రం లేదా స్కూల్ సర్టిఫికెట్ ద్వారానే పరిగణింపబడుతుందని, ఆధార్ కార్డులో ఉన్న వయసుని పరిగణించకూడదని తెలిపారు. అనంతరం అధికారులకు బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 రూల్స్ 2023 ను ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.

మాజీ ఎమ్మెల్యే మసాలా ఈరన్న 11వ వర్ధంతి

విశాలాంధ్ర- ఆలూరు: పట్టణలో మాజీ ఎమ్మెల్యే మసాలా ఈరన్న 11వ వర్ధంతి స్వగృహంలో చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. గురువారం ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు వన్నప్ప మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రజల్లో చైతన్య ఉద్యమాలకు స్ఫూర్తి దాతగా తన తండ్రి మసాలా ఈరన్న ఈ నియోజకవర్గంలో ఎన్నో సమస్యలపై పోరాటాలు చేసి, కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాలపై తిరుగు బాటు వెనకాడకుండా ఉద్యమం చేసి ప్రజల్లో గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మసాల జగన్, తుమ్మల బీడు లక్ష్మన్న, అరికెర ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ నరసప్ప, ముద్ద రంగయ్య, రామదుర్గం తిమ్మప్ప, పెయింట్ గోవిందు, మంగలి రామాంజనేయులు, మేస్త్రి రామాంజనేయులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మండల టాపర్‌గా సెయింట్ జోసెఫ్ స్కూల్ హరిత

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: నిన్నటి రోజు విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో కోవెలకుంట్ల సెయింట్ జోసెఫ్ హై స్కూల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ గీతా సిస్టర్ తెలిపారు. హరిత అనే విద్యార్థిని 591 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు ప్రిన్సిపల్ గీతా సిస్టర్ అన్నారు. ప్రిన్సిపాల్ గీతా సిస్టర్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు హరితను అభినందించారు.

సత్తా చాటినా నారాయణ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని స్థానిక నారాయణ స్కూల్ లో సత్త చాటిన విద్యార్థులు స్కూల్ ఫస్ట యస్.హేమంత్ 576, స్కూల్ సెకండ్ సిహెచ్. జీవన శ్రావ్య 559, స్కూల్ థర్డ్ ఎం.జుబేరియా 567, 500 మార్కులకుపైగా 27 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారని పరీక్ష రాసినది మొత్తం 64 మంది విద్యార్థులు కాగా 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, పాఠశాల కరస్పాండెడ్ గంజి రాజశేఖర్ రెడ్డి తెలియజేశారు.

విజయఢంకా మోగించిన డీపాల్ హైస్కూల్ ఆణిముత్యాలు

విశాలాంధ్ర - ఆత్మకూర్ రూరల్: మండల పరిధిలోని కరివేన గ్రామంలోగల డీ పాల్ స్కూల్‌లో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ఎం.అఫ్రానా అంజూమ్ - 592, ఎస్.సేలా 591, సి.వెంకట అహల్యా -588, యమ్. జయంతి -587, కె.నిహారికా -586, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి, విజయఢంకా మోగించారని తెలిపారు. పాఠశాలలో 112 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా మార్కులు సాధించాలని, ఉత్తీర్ణత శాతం 96.1శాతం సాధించారు. పాఠశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఫాధర్ సీన్స్, వైస్ ప్రిన్సిపాల్ ఫాధర్ వినీత్ అభినందనలు తెలిపారు.

సత్తాచాటిన శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - ఆత్మకూర్ టౌన్: పట్టణంలోని శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. స్కూల్లో పదో తరగతి చదివే మొత్తం విద్యార్థులు 13 మంది ఉండగా 13 మంది విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. డి.అర్షియా 600 మార్కుల సాధించి పట్టణంలో థర్డ్ ర్యాంకులో నిలిచారు. నీరజ కౌసల్యకు 580 మార్కులు, దిషంద్ర 571 మార్కులను సాధించారు. 550 మార్కులను సాధించిన వారు 7 మంది ఉన్నారు. అత్యధిక మార్కులు సాధించి పట్టణంలో థర్డ్ ర్యాంకులో నిలిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బి.వి. రమణా రెడ్డి, లక్ష్మీరెడ్డి శాలువాలతో పూల బొకేలతో విద్యార్థులను సన్మానించి ప్రశంసలు కురిపించారు.

రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన విశ్వశాంతి విద్యార్థి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వశాంతి హైస్కూల్ విద్యార్థి అచ్చుకట్ల మహమ్మద్ ఆదిల్ పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 596 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో సత్తా చాటాడు. రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించి విజేతగా నిలిచిన సందర్భాన్ని పురస్కరించుకొని మహమ్మద్ ఆదిల్ అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ జ్ఞాపికను నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా గురువారం అందుకున్నాడు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి విశ్వశాంతి హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డిని, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి మహమ్మద్ ఆదిల్ కు అభినందలు తెలుపుతూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించి, ఉన్నత స్థాయిలో రాణించి ఆళ్లగడ్డకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు అమీర్ బాష, విశ్వశాంతి హైస్కూల్ ఉపాధ్యాయుడు సునీల్ కుమార్, ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ మహబూబ్ బాషాష తదితరులు పాల్గొన్నారు.

56శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు

విశాలాంధ - హొళగుంద: మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 56 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ-1 తుమ్మ సత్యనారాయణ గురువారం తెలిపారు. మండలంలోని ఆరు జెడ్పీ హైస్కూల్, కేజీబీవీ పాఠశాలలో మొత్తం 599 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 336 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని అన్నారు. హొళగుంద జడ్పీ హైస్కూల్లో 284 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 147 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, ఎస్.సందేశ్ 584 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారన్నారు. ఇంగళద హాల్ జడ్పీ హైస్కూల్లో75 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 52 మంది విద్యార్థులు అయ్యారని హైస్కూల్లో బి.అశోక్ 546 మార్కులు సాధించాడన్నారు. హెబ్బటం జెడ్పీ హైస్కూల్లో 112 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 67 మంది విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారని, 59శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు కాశీ విశ్వనాథ్ 553 మార్కులను సాధించారన్నారు. ఎల్లార్తి జడ్పీ హైస్కూల్లో 18 మంది విద్యార్థులకు 13 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

విశాలాంధ్ర - బనగానపల్లె: జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం గ్రామంలో విహారయాత్రకులపై జరిగిన ఉగ్రవాద దాడి హేయమైన చర్యగా పరిగణిస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు, బేరి మాధవ స్వామి, రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రావు తీవ్రంగా ఖండించారు. ఈ దాడి అమాయక, సామాన్య ప్రజల జీవితాలపై అమానవీయ దాడి మాత్రమే కాదని, క్రూరమైన హత్య, విహార యాత్రికులను హింసించడం, నాగరికత విలువలపై ప్రత్యక్ష దాడిగా, ఇది మన దేశ ఐక్యత, సమగ్రతను దెబ్బ చేసే విధంగా ఉందని దీనిని అత్యంత బలమైన పదజాలం తో ఏపీటీఎఫ్ ఖండిస్తుందని తెలిపారు. భారత దేశ ప్రజలమైన మనం శాంతి సంయమనం, ఐక్యతను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రాష్ట్ర కౌన్సిలర్లు వి.సుబ్బరాయుడు కె.గోవింద నాయక్, అవుకు, బనగానపల్లె మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.పోలియ నాయక్, ఎస్.ఓబులేసు, వెంకటకృష్ణుడు కొలిమిగుండ్ల మండల ప్రధాన కార్యదర్శి కె.రమేష్, నాయకులు వై.సుంకన్న, కె.శేఖర్, మహమ్మద్ ఖాద్రి, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

ఈవోప్రకాష్ నాయుడుకి ఆహ్వాన పత్రిక అందజేత

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: ఈవో ప్రకాష్ నాయుడుకి వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో జరిగే కుంబాభిషేకం, వజ్రోత్సవ వేడుకలకు హాజరుకావాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆర్యవైశ్యులు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. నియోజకవర్గంలోని కోవెలకుంట్ల పట్టణం నందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ప్రతిష్ఠించబడి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మహా కుంభాభిషేకం వజ్రోత్సవ వేడుకలు,ఆహ్వాన తదితర అంశాలపై ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బనగానపల్లె నియోజకవర్గం ఆర్యవైశ్య ప్రముఖులు టీడీపీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగాల అధ్యక్షులు టంగుటూరి శీనయ్య కోవెలకుంట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు చర్చించారు. అనంతరం కోవెలకుంట్ల సీఐ హనుమంతు నాయక్,ఎస్ఐల మల్లికార్జున్ రెడ్డి కు కూడా ఆహ్వాన పత్రికలు అందజేయడం జరిగింది.

17వ స్థానంలో నిలిపిన డీఈఓకు సన్మానం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పదో తరగతి ఫలితాల్లో 17వ స్థానంలో నిలిపిననంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రెడ్డిని ప్రైవేటు విద్యాసంస్థల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) నాయకులు లయన్ ఎంజివి రవీంద్రనాథ్, దండే దస్తగిరి, బాల చంద్రుడు, పడకండ్ల సుబ్రహ్మణ్యం, రసూల్ ఆజాద్, సి.ఆరిఫ్ హుస్సేన్, కిరణ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఈ సంవత్సరం అధిక శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 17వ స్థానంలో నిలిచిందన్నారు. ప్రైవేటు సంస్థల ఆర్టిఈ (12) 1సి ఆన్లైన్ పోర్టల్ రిజిస్ట్రేషన్ సమస్యలను పరిష్కారించాలని కోరారు. అడ్మిషన్ల స్కూల్స్ రిజిస్ట్రేషన్ ఆన్లైన్ పోర్టల్ సంబంధించి ఖచ్చితమైన ఫీజులపై వివరణ వంటి విషయాల సవరణపై సమయం ఇవ్వాలని కోరుతూ డీఈవోకు వినతిపత్రం అందజేశారు.

హనుమాన్ ర్యాలీ విజయవంతమైంది

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుందలో జరిగిన హనుమాన్ జయంతి ర్యాలీ అందరి సహకారంతో విజయవంతమైందని నేషనల్ బీజేపీ కౌన్సిల్ మెంబర్ చిదానంద అన్నారు. హనుమాన్ జయంతి ర్యాలీ ప్రశాంతంగా విజయవంతంగా జరిగినందుకు గురువారం ఎస్సై దిలీప్ కుమార్‌ను బిజెపి, వీహెచ్పీ, ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, టిడిపి, జనసేన నాయకులు శాలువా కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిదానంద మాట్లాడుతూ ఎలాంటి అపోహాలు లేకుండా హనుమాన్ జయంతి ర్యాలీ ప్రశాంతంగా జరిగిందని ఇందుకు సహకరించిన పోలీస్ శాఖకు, ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జరిగే ర్యాలీలు, పండుగలు జరగడానికి అందరూ తమ వంతు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రసాద్, కాశీ విశ్వనాథ్, మహేష్, బిశ్వాస్, టిడిపి నాయకులు గిరి, తిక్క స్వామి తదితరులు పాల్గొన్నారు.

పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ మౌన దీక్ష

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన అమానుష ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఈ దుశ్చర్యలో అమరులైన అమాయక పర్యాటకులకు సంతాపం తెలిపేందుకు జనసేనా ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. గురువారం జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు ఆధ్వర్యంలో ధర్నా చౌక్ నందు నల్ల బ్యాడ్జిల్యాలతో మౌన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా సురేష్ బాబు మాట్లాడుతూ మృతుల ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తు, ఉగ్రవాదంపై నిరసనగా మౌనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్, జనసేన నాయకులు పవన్ కుమార్, సంధ్యా విక్రమ్ కుమార్, కటిక మహమ్మద్ షబ్బీర్, యాసపోగు బజారి, బి.సుధాకర్, నవీన్ రెడ్డి, బోయ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు విజయ దుందుభి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల పట్టణం సంజీవనగర్ నందలి శ్రీ సంకల్ప్ పాఠశాల నందు పదవ తరగతి 2025 పరీక్షా ఫలితాలలో శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు విజయ దుందుభీని మోగించారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాన్ని పుర స్కరించుకొని అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభకు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విద్యా ర్థులు సాధించిన ఈ విజయం పాఠశాలకు ఎంతో గర్వకారణమని, విద్యార్థుల పురోగతే లక్ష్యంగా నిర్వహిస్తున్న తమ పాఠశాల సాధించిన ఈ విజయాలే ఇందుకు తార్కాణాలని తెలియజేశారు. 593 మార్కులతో తమ పాఠశాల విద్యార్థి మేటి ఫలితాన్ని సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.

పదిలో విశ్వవాణి విజయభేరి.. 581 మార్కులతో స్కూల్ టాపర్

విశాలాంధ్ర - కోడుమూరు: పది ఫలితాల్లో పట్టణంలోని విశ్వవాణి హైస్కూల్ విజయభేరి మోగించింది. బుధవారం విడుదల అయిన పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని న్యూ విశ్వ వాణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. 581 మార్కులతో కణిజ్ ఫాతిమా అనే విద్యార్థిని స్కూల్ టాపర్‌గా నిలిచారు. 564 మార్కులతో షేక్ ఆర్బిన్, 541 మార్కులతో కార్తికేయ, 504 మార్కులతో మానస, 500 మార్కులతో యశశ్రీ అనే విద్యార్థినిలు తమ సత్తా చాటారు. స్కూల్ టాపర్‌గా నిలిచిన కనిజ్ ఫాతిమాను అభినందించి స్వీట్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను సహకరించిన తల్లి దండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ మేనేజ్మెంట్ ఖలీల్,గిడ్డయ్య శ్రీనివాసులు మంచి మార్కులతో పాసైన విద్యార్థులను అభినందించారు. హిందీలో వంద మార్కులను తీసుకొచ్చేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు నస్రీన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రాబియా, కల్పన, భారతి పాల్గొన్నారు.

దుమ్ము లేపిన శ్రీ చైతన్య స్కూల్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ఫలితాలు ఏవైనా ఎప్పుడైనా శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టిస్తారని ఏజీఎం సురేష్ అన్నారు. బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో నగరంలోని శ్రీనగర్ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ కె-4 బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. పదో తరగతిలో విరాట్ ప్రజ్వల్ 594 మార్కులు, సాదిక్ హుస్సేన్ 593, టి ఇందు 590, ఎస్ హరిణి 589, ఎస్.హసీనా 589, కె.రీతు 589, ఎస్.కావ్య 588 మార్కులు సాధించారన్నారు. అంతేకాకుండా 550 మార్కులకుపైగా నలుగురు, 560 మార్కులకు పైగా ఐదుగురు, 570 మార్కులకు పైగా ఇద్దరు, 580 మార్కులకు పైగా ఆరుగురు, 590 మార్కులపైగా ముగ్గురు ఫలితాలు సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల క్రమ శిక్షణ పట్టుదల తోపాటుగా మా విద్యాసంస్థల ఉపాధ్యాయుల శిక్షణతో విద్యార్థులు మంచి మార్కులు సాధించారన్నారు. అనంతరం మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు అభినందించారు.

ఉగ్రవాద దాడిలో హతమైన వారికి కన్నీటి నివాళులు

విశాలాంధ్ర - నందికొట్కూరు: పట్టణంలోని స్థానిక పటేల్ సెంటర్ నందు జనసేన పార్టీ నియోజవర్గ నాయకులు శ్రీ రామ థియేటర్ యజమాని రామి రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉగ్రవాద దాడిలో హతమైన పర్యాటకులకు కొవ్వొత్తులతో కన్నీటి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటివి మళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి భద్రత చర్యలు తీసుకోవాలని కోరారు. జనసేన సీనియర్ నాయకులు మదిలేటి మారుతి ఫోటో స్టూడియో బాలరాజు, ఎస్సార్ స్టూడియో సతీష్ కుమార్,పుష్పరాజు శశి కుమార్, మణికాంత్, మహబూబ్ బాషా, కిషోర్, వంట మాస్టర్ శీను, సోలమన్ రాజు, వేణుగోపాల, సాగర్ వీపనగండ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదం నశించాలని శాంతి ర్యాలీ

విశాలాంధ్ర - వెలుగోడు : జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన కిరాతకా నికి నిరసనగా వెలుగోడు పట్టణంలో గురు వారం రాత్రి కోవొత్తుల ర్యాలీని ఎన్డీఏ కూటమి నాయకులు నిర్వహించారు. టిడిపి కార్యాలయం నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి అక్కడ ఉగ్రవాదుల కిరాతక చర్యలను ఖండించి కేంద్ర ప్రభుత్వము ఉగ్రవాదులను చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అన్నారపు శేషి రెడ్డి, డాక్టర్ జాకీర్ హుస్సేన్ అమీర్ హంజ, మాజీ ఎంపీటీసీలు రమణ, భద్రుడు, శ్రీనివాసులు, ఖలీలుల ఖాన్, జనసేన నాయకులు శ్రీరాములు, షాలుబాషా, రాజేష్ బిజెపి నాయకులు రాజశేఖర్ రెడ్డి, ప్రతాపచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం

విశాలాంధ్ర - ఆస్పరి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో గీతా వాణి మహాత్మ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆస్పరి మేజర్ గ్రామపంచాయతీ ఇంచార్జి పంచాయితీ కార్యదర్శి విజయరాజు పంచాయతీ రాజ్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఎంపీడీవో గీతావాణి మాట్లా డుతూ మండల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు. ప్రతి గ్రామాన్ని ఆ గ్రామ ప్రజలు స్వయంగా పరిపాలించుకునేందుకు పంచాచతీరాజ్ వ్యవస్థ ఏర్పడిందని తెలిపారు. జిల్లా కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, ఈఓఆర్‌డి, ఉపాధి హామీ పథకం ఏపీఓ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ హనుమేష్, వంశి, ఉపాధి, వెలుగు సిబ్బంది, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - సి.బెళగల్: మండల అభివృద్ధి కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సూపరింటెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఏప్రిల్ 23, 1993న 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చిందన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24వ తేదీన జరుపుకుంటామని, ప్రతి గ్రామాన్ని గ్రామ ప్రజలు స్వయంగా పరిపాలించుకునేందుకు పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడిందని ఆయన అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయుటకై పూర్తి అధికారాలు పంచాయతీలకు గ్రామస్థాయిలో కల్పించడం జరిగిందన్నారు. సూపరింటెండెంట్ శ్రీనివాసులుతో పాటు ఎంపీపీ బొంతల మునెప్ప, మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ ప్రకాష్, ఈఓఆర్‌డి ఈశ్వరయ్య స్వామి, మంజుల, సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర - చాగలమర్రి: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సహాయకులు బాబు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పంచాయతీ రాజ్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ ఎక్కడ లేని విధంగా మన పంచాయతీ రాజ్ వ్యవస్త ఉండటం గర్వ కారణం అని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయుటకు అధికారులు గ్రామ స్థాయిలో పంచాయతీలు కల్పించారు. ఇందులో భాగస్వామ్యములు అయిన అన్ని శాఖల ఉద్యోగుల కన్నా పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. కార్యక్రమంలో జూనియర్ సహాయకులు బషీర్, ఉపాధి ఏపిఓ ఖాసీం,పంచాయతీ కార్యదర్సులు సబియా, ఆదినారాయణ, మనోజ్, నాగార్జున, ఎంసిఓ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో అలజడి సృష్టించేందుకే ఉగ్రదాడులు

విశాలాంధ్ర- ఆదోని క్రైం: దేశంలో అలజడి సృష్టించేందుకే ఉగ్రవాదులు దాడులు నిర్వహిస్తున్నారని ఆదోని బార్ అసోషియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి జీవన్‌సింగ్, న్యాయవాదులు లోకేష్‌కుమార్ అన్నారు. గురువారం ఉగ్రవాదుల చర్యకు కేంద్రం ప్రతి చర్య తీసుకోవాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో మతప్రమేయం, మతాలకు సంబంధించిన వర్గాలు లేవని, ఉగ్రవాదులకు ఎలాంటి కుల, మతాలు వుండవని, కులమతాలకు అతీతంగా భారతదేశంలో కలిసిమెలిసి భారతీయులంతా బతుకుతున్నామని, దేశంలో అలజడి సృష్టించేందుకు పాకిస్థాన్, ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్య అని అన్నారు. టూరిజంను దెబ్బతీయలన్న ఉద్దేశ్యంతోనే ఉగ్రవాదులు చేపట్టిన ఈ దాడిని భారతదేశం ఎదుర్కొటోందని, జమ్ముకాశ్మీర్ భారతదేశభాగమేనని అన్నారు. ఉగ్రవాదులు మానవత్వం లేకుండ సామాన్యులను హతమార్చడంపై కేంద్ర ప్రభుత్వం ప్రతిచర్య చూపాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడిలో ఇంటెలిజెన్స్ వారు చనిపోవడం జరిగిందని కేంద్ర ప్రత్యేకంగా ఘటనపై విచారణ చేపట్టాలని కోరారు. ఉగ్రవాదులు చేసిన దాడిని హిందు- ముస్లీం అంటూ దేశంలో చిచ్చు పెట్టవద్దని కోరారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన 28 మందికి నివాళులర్పించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు అనితాబాయి, ఆనంద్, వీరేష్, తబ్రేజ్, ప్రభాకర్, లతీఫ్, కలీం, ఖలందర్ పాల్గొన్నారు.